జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 9 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న
# ఇద్దరు నేరస్తులు అరెస్ట్

- రెండో టౌన్ సిఐ బాలకృష్ణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** : సోమ వారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయం లో ఖమ్మం 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అయిన బి. బాలకృష్ణ తన సిబ్బందితో

మిగతా 2 లో...



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- వచ్చే జూన్ మాసంలోగా మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి
- గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దు
- మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతి పై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.సోమవారం స్థానిక మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలసి మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతిపై అధికారులతో మంత్రివర్యులు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,మున్నేరు వరదల నుండి నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. 690 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా 17 కి.మీ. మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గాను ఇప్పటి వరకు 6.4 కి.మీ. మేర పనులు పూర్తయినట్లు తెలిపారు. మిగులు భూ సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇరువైపులా పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలన్నారు.గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దని, వచ్చే జూన్ లోపే నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అన్నారు.కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్ణీత సమయం లోగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. 180 కోట్లతో చేపడుతున్న పనులు

మిగతా 2 లో...



# కారు దిగి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న నాయకులు

- కాంగ్రెస్ లోకి చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,సొసైటీ డైరెక్టర్లు
- కాంగ్రెస్ కండువా కప్పి ఆధారంగా ఆహ్వానించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కాంగ్రెస్ లోకి చేరిన 70 కుటుంబాలు....

**బోనకల్,సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ సమయం దగ్గరపడుతుండడంతో వలసల పర్వం మరింత జోరు అందుకుంటుంది.బోనకల్ లో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.మొన్నటి వరకు కీలక నేతల పర్వం కొనసాగగా ఇప్పుడు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు కార్యకర్తల వంతు నడుస్తుంది.మొదటి నుండి మండలంలో వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున వలసలు కొనసాగుతు వచ్చాయి,తాజాగా సోమవారం బోనకల్ గ్రామానికి చెందిన మాజీ బీఆర్ఎస్ సర్పంచ్, ప్రస్తుత సహకార సంఘ సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలోకి చేరెందుకు సిద్ధమవ్వగా ఆయన వెంట సుమారు 70కుటుంబాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు

మిగతా 2 లో...

# పోక్సో కేసుల నేరస్థులకు తప్పించుకునే అవకాశం లేదు

- అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** : స్థానిక పోక్సో కేసుల్లో నేరస్థులకు తప్పించుకునే అవకాశం లేదని అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో భరోసా కన్వెర్జెన్సీ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం కాన్ఫిరెన్స్ హాల్లో జరిగింది. ముఖ్యతిధిగా మొదటి అదనపు జిల్లా జడ్జి

మిగతా 2 లో...

## స్వస్త్ నారి సశక్త్ కుటుంబ్ అభియాన్ కార్యక్రమం పై
# జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. కళావతి బాయి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం ఉదయం 10 గంటలకు ఐ.డి.ఓ.సి. ప్రాంగణం లోని ప్రగతి మీటింగ్ హాల్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా శిశు అభివృద్ధి శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయితీ రాజ్ శాఖ, విద్యాశాఖ మరియు యువజన శాఖల యోజనంతో కేంద్ర కుటుంబ సంక్షేమ, ఆరోగ్య మంత్రిత్వశాఖ,సెక్రటరీ ఆదేశానుసారం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో 'స్వస్త్ నారి సశక్త్ కుటుంబ్ అభియాన్ కార్యక్రమం' నిర్వహణపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ ను నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. కళావతి బాయి కార్యక్రమం యొక్క కీలక అంశాలను వివరించారు. "స్వస్థ నారి, శశక్తి కుటుంబ్ అభియాన్' కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా జరిగబోయే

మిగతా 2 లో...

## పత్రిక విలేకరులపై అసత్య ఫిర్యాదులకు బీఆర్ఎస్ పార్టీకి సంబంధం లేదు

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న.



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం, బచ్చోడు గ్రామానికి చెందిన తిమ్మిడి హనుమంతరావు ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులపై చేసిన అసత్య ఫిర్యాదులకు బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న స్పష్టం చేశారు. వార్త రిపోర్టర్ రామకృష్ణ, ఆదాబ్ హైదరాబాద్ పత్రిక ప్రతినిధి గోవింద్ వెంకట్‌లపై ఎంపిడిఓ, యస్ ఐ లకు ఇచ్చిన ఫిర్యాదు పూర్తిగా వ్యక్తిగతమని, దానిని పార్టీతో అన్వయించడం తగదని ఆయన హెచ్చరించారు. మా పార్టీ నాయకులు అక్కడికి వెళ్లింది వేరే పనిమీద మాత్రమే. మీడియా మిత్రులు అందరికీ మాకు సమానమే. ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు స్పష్టం చేశారు.

## బచ్చోడు తండా పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయండి

- యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని బచ్చోడు తండా గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గంజి విద్యాసాగర్ ను వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్‌నాయక్ ఖమ్మం జిల్లా డిపిఓ ఆశలత కి వినతి పత్రాన్ని అందజేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్‌నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో వివాదాలను సృష్టిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న పంచాయతీ కార్యదర్శిని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని, గ్రామంలో తక్షణమే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, బచ్చోడు తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులను నిర్వస్తున్న గంజీ విద్యాసాగర్ కాలంలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని కోరారు. ఈ సందర్భంగా డిపిఓ ఆశలత ఈ విషయమై స్పందిస్తూ వెంటనే పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన నాయకులు ధరవాత్ వెంకన్న నాయక్ పాల్గొన్నారు.

### స్వస్త్ నారి సశక్త్ కుటుంబ్ అభియాన్ కార్యక్రమం పై

# జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్

(మొదటి పేజీ తరువాయి...)

ఆరోగ్య కార్యక్రమం యొక్క లక్ష్యం మరియు ప్రధాన ఉద్దేశ్యంమహిళల ఆరోగ్యం, పోషణ, ఆరోగ్యపరంగా శక్తివంతం చేయడం, ఆరోగ్య సేవల అవగాహన, ప్రవర్తనల్లో మార్పుతో అనుసంధానం చేయడం, గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాలలో మహిళలు సులభంగా ప్రత్యేక వైద్య సేవలు పొందేలా చూడడం. ఈ కార్యక్రమం పోషణ మాసం తో కలిపి జరుగుతుంది. ఇది మహిళ, యౌవన మరియు శిశు పోషణ సమస్యలను కలిసి పరిష్కరించడానికి గొప్ప అవకాశాన్ని ఇస్తుంది.

**కార్యక్రమంలోని ముఖ్య అంశాలుమహిళల ఆరోగ్య పరీక్షలు**

రక్తపోటు, మధుమేహం స్క్రీనింగ్, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్, రక్తహీనత పరీక్షలు, కిషోర బాలికలు మరియు మహిళలకు సలహాలు, క్షయవ్యాధి స్క్రీనింగ్ సికిల్ సెల్ వ్యాధి స్క్రీనింగ్ సలహాలు, గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక వైద్యులు – స్త్రీల వైద్య నిపుణులు, కంటి వైద్యులు, చెవి, ముక్కు, గొంతు నిపుణులు, చర్మ వైద్యులు, మానసిక వైద్యులు, దంత వైద్యులు మొదలైనవారి సేవలు అందుబాటులో ఉంటాయి. తల్లి మరియు శిశు ఆరోగ్యం గర్భిణీ స్త్రీల చెకప్, మాతా శిశు సంరక్షణ కార్డుల పంపిణీ, శిశువులకు వ్యాక్సిన్ సేవలు 3.అవగాహన మరియు ప్రవర్తనా మార్పు మాసిక శుభ్రత మెన్స్ట్రువల్ హైగినే, పోషణపై అవగాహన సదస్సులు, వంట నూనె వినియోగం 10% తగ్గించుకోవడం పై చైతన్యం, పోషణ మరియు వెల్నెస్ సదస్సులు, 4.క్షయవ్యాధి రోగులను దత్తత తీసుకొని సహాయం చేసే నిక్షయ్ మిత్రల సంఖ్య పెంచడం, మై భారత్ వాలంటీర్లు, సంస్థలలను టి.బి. నిర్మూలనలో భాగస్వామ్యం చేయడం, రక్తదాన శిబిరాలు నిర్వహించి 1 లక్ష యూనిట్ల రక్తం సేకరణ, రక్తదాత ప్రతిజ్ఞ చేయించడం, ప్రభుత్వ – ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లను నిర్వహించాలి. మహిళ, శిశు అభివృద్ధిశాఖ, విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయితీరాజ్ శాఖ, యువజన శాఖల సమన్వయంతో స్వయం సహాయక సంఘాలు పంచాయతీ రాజ్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా, వాలంటీర్లు అందరు పాల్గొనేలా చేయాలనీ, ఆరోగ్య సేవల ప్రచారం, ఆరోగ్యవిద్య, ఆరోగ్యసమాచార కార్యకలాపాలు ఈ కార్యక్రమానికి వెన్నెముకవంటివి. ప్రచార వాహనాలు, పోస్టర్లు, గోడలపై నినాదాలు, ర్యాలీలు, సామాజిక మాధ్యమాలు, కళాజాత, గ్రామ సభల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి మహిళ ఈ సేవలు తన కోసం, తన కుటుంబంకోసం అనేది గుర్తించాలి. ప్రతిరోజూ సమీక్ష, నివేదికలు సమర్పించాలి. ఈ అభియాన్ కేవలం ఆరోగ్య శిబిరాల కోసం మాత్రమే కాదు. ఇది ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించే ప్రయత్నం. మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునే, శక్తి పొందేలా చేయడం, కుటుంబాలు మంచి పోషణ, సంరక్షణ పొందేలా చేయడం, వ్యాధులు ముందుగానే గుర్తించి నివారించేలా చేయడం, ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన భారతదేశాన్ని కలిసికట్టుగా నిర్మించడం. మనమందరం చేతులు కలిపి, 'స్వస్థ నారి, శశక్తి కుటుంబ్ అభియాన్' ను విజయవంతం చేద్దాం అని డి.ఎం.హెచ్.ఓ. డా.బి.కళావతి బాయి వివరించారు. టాస్క్ ఫోర్స్ మీటింగ్ లో జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డా.శ్రీజ, ఐ.ఏ.ఎస్, ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల డా.టి.శంకర్, మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం.నరేందర్, జిల్లా హాస్పిటల్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ డా.రాజశేఖర్ గౌడ్, జిల్లా పంచాయతీ ఆఫీసర్ ఆశలత, ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.ఆర్.డి.ఏ. సన్యాసయ్య, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా పరిషత్ దీక్షా రైనా, జిల్లా సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## కారు దిగి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న నాయకులు

(మొదటి పేజీ తరువాయి...)

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మోర్ల మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, తెలకపల్లి సాంబయ్య శివాలయం కమిటి మెంబర్, మాజీ ఎంపీటీసీ మంద హైమావతి, మోర్ల శీను, మోర్ల వెంకటేశ్వర్లు, మరిది వెంకటేశ్వర్లు, శ్రీను, గోంగూర రమేష్, రావుట్ల హరికృష్ణ, మంద రమణ పిఎసిఎస్ డైరెక్టర్, మంద నాగరాజ్, గుదికొండ భూషణం, అంతోటి జయకుమారి, జమలమ్మ, గద్దల గోవింద్, అంతోటి శివ, అంతోటి ముఖేష్, దాసరి స్వర్ణ కుమారి వీరితోపాటు మరి కొంతమంది ఉన్నారు. వీరి వెంట మా జీవితనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, మాజీ సర్పంచులు ఎర్రంశెట్టి సుబ్బారావు, భూక్య సైదా నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు భూక్య బద్రు నాయక్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు నిమ్మతోట జనప్రియ కుమార్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఇప్పటివరకు 53 శాతం పూర్తయినట్లు తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం మార్చి లోపల పూర్తి అవ్వాల్సి ఉండగా, వర్షాల కారణంగా వచ్చే మే నెలాఖరుకు పూర్తి అవనున్నట్లు మంత్రి అన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖమ్మం ఖిలా పై నిర్మిస్తున్న రోప్ వే కు భూ సేకరణ పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 29 కోట్లతో చేపడుతున్న రోప్ వే సివిల్ పనులు నెలాఖరుకు ప్రారంభించి, వచ్చే జూలై నాటికి అగ్రిమెంట్ ప్రకారం మొత్తం పూర్తి చేయాలన్నారు. ఖిలా పై చేపట్టాల్సిన పనుల గురించి ప్రణాళిక చేయాలన్నారు. ఖిలా కు రోడ్ కనెక్టివిటీ విస్తరణ కు చర్యలు చేపట్టాలన్నారు. నగరం చుట్టూ జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మం–దేవరపల్లి జాతీయ రహదారిపై ధాంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరు పై బ్రిడ్జి పనులు జరుగుతున్నాయన్నారు. కలకత్తా, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ లో సగ భాగం ప్రాంతాలకు ఖమ్మం గుండానే రాకపోకలు ఉంటాయన్నారు. నగరం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. నగరంలోకి రాకుండానే ఆయా గమ్యస్థానాలకు వెళతారని, నగరంలో ట్రాఫిక్ సమస్య ఉండదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కళాశాల, స్వామి నారాయణ్ స్కూల్ లు త్వరలో అందుబాటులోకి వస్తాయని మంత్రి అన్నారు. ఈ సమీక్షలో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నేరస్తులు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)



కొత్త బస్టాండ్ వెనుక వైపు గల ఎన్ ఎస్ టి రోడ్ నందు వాహనాలను తనిఖీ చేస్తు వుండగా, ఇద్దరు వ్యక్తులు ఒక బైక్ పై ఎన్ ఎస్ టి రోడ్ వైపు నుండి కొత్త బస్టాండ్ వైపు వస్తూ, పోలీస్ లు చూసి తప్పించుకు వెళ్ళే ప్రయత్నం చేయగా, అనుమానంతో వారిని పట్టుకొని, వారివద్ద నున్న బ్యాగ్ ను చెక్ చేయగా దొంగిలించిన బంగారు, వెండి వస్తువుల తో పట్టుబడిన దొంగల పేర్లు, చల్లా వెంకటేశ్వర్లు, కార్ డ్రైవర ముస్తఫానగర్, ఖమ్మం అన్నపరెడ్డిపల్లి గ్రామం, దేవనబోయిన మహేష్ @ బాతు, బట్టల షాప్ సేల్స్ మాన్ గ్రామం శ్రీరామ్ నగర్ కాలని, భద్రాచలం. దొంగతనాలకు పాల్పడిన ముక్యమైన కేసుల వివరాలు 14.5.2024 న సాయంత్రం 7 గంటల సమయం లో ఖమ్మం బై–పాస్ రోడ్ కొత్త బస్ స్టాండ్ వద్ద నుండి ఒక ఆడ మనిషి ఆర్ ఆర్ స్కూల్ వైపు నడుస్తూ వెళ్ళుచుండగా, బైక్ పైన వచ్చి ఆమె మేడలో వున్న బంగారు చైన్ ను లాక్కొని పారిపోవడం జరిగింది. 12–03–2025 న రాత్రి సమయం లో స్కూటి పై రోటరీ నగర్ నందు తిరుగుచు ఒక తాళం వేసిన ఇంటి డోర్ తాళం పగల గొట్టి లోనికి ప్రవేశించి బంగారు వస్తువులను దొంగిలిచుకొని పోయినారు. 08–04–2025 న సాయంత్రం 7.30 గంటల సమయం లో ఖమ్మం మామిళ్ళ గూడెం లో బైక్ పై వెళ్ళుచు, వి.వి సి ఫంక్షన్ హాల్ సమీపం లో ఒక ఆడ మనిషి చీకట్లో నడుస్తూ పోతుండగా, ఆమె మేడలో గొలుసు లాక్కొని పారిపోయినారు. 04–07–2025 న పగలు బైక్ పై ఖమ్మం బై పాస్ రోడ్ లోని బ్యాంకు కాలని లో ఒక ఇంటి తాళం పగలగొట్టి బంగారపు వస్తువులు దొంగిలించరని తెలిపారు.

## పోక్సో కేసుల నేరస్థులకు తప్పించుకునే అవకాశం లేదు.

(మొదటి పేజీ తరువాయి...)

కె.ఉమాదేవి హాజరై భాదితులకు భరోసా, నష్టపరిహారం, పునరావాసం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ 18 ఏళ్లలోపు పిల్లలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి బలమైన చట్టంగా పోక్సో యాక్ట్ రూపొందించబడిందని అన్నారు. ఈ చట్టం కింద నమోదైన నేరాలు బాధితుల మరియు నిందితుల మధ్య రాజీ పడే అవకాశం లేదు. కాబట్టి బాధితులు నిర్భయంగా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని అన్నారు. బాధితులు ఫిర్యాదు చేస్తే నిందితులకు కఠిన శిక్షలు పడి బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. పోక్సో చట్టం కింద లైంగిక వేధింపులకు పాల్పడితే న్యాయస్థానం కఠినమైన జైలు శిక్షలు విధిస్తారని, కొన్నిసార్లు జీవిత ఖైదు వరకు శిక్ష పడే అవకాశం ఉందని అన్నారు. అదేవిదంగా భాదితులకు ప్రభుత్వం భరోసా, నష్టపరిహారం, పునరావాసం, విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. సమావేశంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఎస్పీ శ్రీధర్. డీసీపీవో విష్ణువందన, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ భారతీరాణి, విద్య శాఖ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, వైద్య శాఖ, భరోసా సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

# బీటెక్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో మిస్ట్ విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి సెప్టెంబర్08(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో2024 – 2025 విద్యా సంవత్సరంలో గత జూన్ నెలలో జేఎన్టీయూహెచ్ వారు నిర్వహించిన బీటెక్ మూడవ సంవత్సర,రెండవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలను సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ సోమవారం తెలియజేశారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల యొక్క సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ యావరేజ్ జి పి ఏ బ్రాంచ్ ల వారీగాఈ.ఈ.ఈ విభాగం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులుకల్లేపల్లి గౌతమి 8.80, చక్రం సింహాద్రి 8.50, కొమరవరపు మారేష్ 8.35 ఎస్ జి పి ఏలుఈ.సి.ఈ బ్రాంచ్ నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులుబొట్టు తేజస్వి 9.10, షేక్ ఇశ్రాత్ ఆరా 8.95, మొహమ్మద్ అమీరా అంజుమ్ 8.95,మొగిలిపువ్వు మహిత 8.80, సీలం పావని 8.80 ఎస్ జి పి ఏ లుసిఎస్సి బ్రాంచ్ నుండి అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులుపసుపులేటి నాగజ్యోతి 9.15, గండ్ల హిందూ స్త్రీ 8.95 పెద్దిని ధన లక్ష్మి 8.80, రావుల అరుంధతి 8.80 ఎస్ జి పి ఏ లు,ఏఐ అండ్ ఎంఎల్ బ్రాంచ్ నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులుదాసరి దేవకి 8.95,ధూబా సూర్యప్రకాష్ 8.80, నున్న సుజాత 8.65,పిట్టల ఉష 8.65, పోట్రు మౌనిక 8.65 ఎస్ జి పి ఏ లు మైనింగ్ ఇంజనీరింగ్ బ్రాంచ్ నుండి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులురాచ మల్ల సాయి శివ సుంద్రావు 8.40,ఆదేర్ల లోకేష్ 8.25,జక్కుల అన్వేష్ 7.65 ఎస్జిపిఏలు సాధించారు.ఇంతటి అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు, చైర్మన్ శ్రీ కంచర్ల సత్యనారాయణ , ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు , వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు తమ అభినందనలను తెలియజేశారు.

## ఐఇసి కళాజాత ప్రోగ్రాంను ప్రారంభించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి భాయ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**స్థానిక ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలంగాణ స్టేట్ ఇట్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఖమ్మం జిల్లాలో ఐఇసి కళాజాత ప్రోగ్రాంను జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయ్ స్థానిక పాత బస్టాండ్ లో జండా ఊపి ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గారు మాట్లాడుతూ ఐఇసి కళాజాత ప్రోగ్రామ్స్ 10రోజులపాటు ఖమ్మం జిల్లాలో పలు ప్రధాన కూడళ్లలో ఈ ప్రదర్శనలు కొనసాగుతాయని తెలియజేశారు. ఖమ్మం జిల్లాను హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చాలని తెలియజేశారు. హెచ్ఐవి గురించి అందరూ పూర్తి సమాచారం తెలుసుకోవాలని హెచ్ఐవి సోకాకుండా చూసుకోవాలని తెలియజేశారు.హెచ్ఐవి సోకిన వారిపై వివక్ష చూపకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి వెంకటరమణ జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎయిడ్స్,లేప్రోజీ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ యూనిట్ సభ్యులు నాగయ్య, మహమ్మద్ అలీ,రామకృష్ణ,వీరయ్య, జాగృతి స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది అప్పా ప్లస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయే తరాలకు పచ్చదనాన్ని అందిద్దాం డాక్టర్ మట్టా



**సత్తుపల్లి సెప్టెంబర్08(ప్రజా జ్యోతి):**రాబోయే తరాలకు పచ్చదనాన్ని అందించి, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన సంరక్షణలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ 12వ వీధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల మనుగడకు మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని,పచ్చదనం పెంపొందించడం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. వాతావరణం సమతుల్యం కోసం మొక్కలు నాటాలని, అంతరించిపోతున్న అడవులను కాపాడితే భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ కొరత ఉండదని, కాలాలు సక్రమంగా ఏర్పడి ఎండలు వర్షాలు సమృద్ధిగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, కాంగ్రెస్ నాయకులు, అటవీ అధికారులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు కోటా ఇందిరని అభినందించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి సెప్టెంబర్08(ప్రజా జ్యోతి):**పట్టణంలోని ఎన్.టి.ఆర్ నగర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కొత్తూరు గ్రామానికి చెందిన కోటా ఇందిర,ఇటీవల కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు తీసుకున్న సందర్భంగా, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆమెను ఘనంగా సత్కరించారు. శాలువాలు,నోట్ బుక్స్ అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయురాలు రావాలి అంటే మామూలు విషయం కాదు,సబ్జెక్ట్ లో 100% ఉత్తీర్ణతతో పాటు మంచి మార్కులు రాబట్టే ఉత్తమ అవార్డు వస్తుందని, ఇలాంటి వాళ్ల వాళ్లనే పిల్లల భవిష్యత్తు బంగారం గా మారుతుందని కొనియాడారు. అంతేగాకుండా తన సొంత డబ్బులతోటే పాఠశాల అవసరాలు తీర్చి, విద్యార్థులకు మార్గదర్శకరాలుగా నిలిచారని, సమస్యలను సులువుగా తీసుకొని పరిష్కరించడంలో ఆమెకు సాటి లేరని అన్నారు. ఆమె వెంట ఎం ఈ ఓ రాజేశ్వరరావు, శైల కుమారి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నాయుడు కుటుంబానికి మంత్రి తుమ్మల పరామర్శ



**సత్తుపల్లి సెప్టెంబర్08(ప్రజా జ్యోతి):**పట్టణంలోని మదర్ తెరిసా విద్యాసంస్థల అధినేత నాయుడు వెంకటేశ్వరరావు వారి తండ్రి సత్యనారాయణ శనివారం రాత్రి మృతి చెందినారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు,చల్లగుండ్ల కృష్ణయ్య, మదర్ తెరిసా విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు, ప్రముఖులు ఉన్నారు.

## సంస్థాగత ఎన్నికలపై సమీక్ష




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**స్థానిక సంస్థాగత ఎన్నికలపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం గాంధీభవన్ లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ఇంచార్జి ప్రధాన కార్యదర్శి మీనాక్షినటరాజన్ పాల్గొనడం జరిగింది.ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసి అధ్యక్షులు,టిపిసిసి ఉమ్మడి ఇంచార్జీలు, అనుబంధ సంఘాల చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్ లు, జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ కో ఆర్డినేటర్లు, అధికార ప్రతినిదులు,జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా నుండి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి,పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థాగత ఎన్నికలపై జిల్లా వ్యవహారాలను డిసిసి అధ్యక్షులు ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులకు వివరించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మట్టా



**కల్లూరు సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి :**కల్లూరు మండలంలో పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాది రాజు అన్నం రాజు తల్లి గారైన కీ"శే" రాలు మాదిరాజు సరస్వతి దశ దిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.కల్లూరు మండలం–లింగాల గ్రామానికి చెందిన కల్లూరు మండలం విలేఖరి వేము మోహన్ బాబు ఇటీవల మరణించగా చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పిం చి,కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కల్లూరు మండలం వాత్యా నాయక్ తండా కు చెందిన కాంగ్రెస్ నాయుకులు బానోతు శంకర్ తండ్రి బానోతు హుస్సేన్ మరణించగా కుటుంబ సభ్యులనుపరామర్శించారు.ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల రాజకీయ నాయకులతో సమీక్ష సమావేశం





**కారేపల్లి, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో పి. శ్రీనివాసరావు అధ్యక్షతన మండల రాజకీయ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రాజకీయ నాయకులతో మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కొరకు మండల ఓటర్ల జాబితా ముసాయిదా తయారైనది. ఈ జాబితాలో ఓటర్ల పేర్లు తప్పులున్న, ఏవైనా తొలగించాల్సి ఉన్న, ఎవరినైనా ఓటరుగా చేర్చాలన్న వారు దరఖాస్తు చేసుకుంటే చేర్చుకోవడం కానీ తీసివేయటం గాని తప్పులు సరి చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలో 16 ఎంపీటీసీ నియోజకవర్గాలు, 86 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశాము. ఈ పోలింగ్ స్టేషన్లను ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశాము, ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపగలరని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, బిజెపి, టిడిపి, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు, ఎంపీడీవో ఆఫీస్ సూపర్డెంట్ ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బంధీ చర్యలు మంత్రి తుమ్మల






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు.ప్రభుత్వ చర్యలపై అన్నదాతల హర్షం యూరియా పంపిణీలో క్యూ లైన్స్ తోపులాటలు లాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సజావుగా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.గత కొద్ది రోజులుగా యూరియా పంపిణీలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా 500 రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ చేపట్టారు.రైతులకు ముందుగానే టోకెన్లు జారీ చేసి క్యూలైన్లు లేకుండా తోపులాటలు వాగ్వివాదాలు లేకుండా యూరియా పంపిణీ సజావుగా సాగుతుండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.యూరియా పంపిణీ పై మంత్రి తుమ్మల ఆదేశాలతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ మొదటి రోజు ఎలాంటి ఆందోళనలు లేకుండా సజావుగా సాగుతుండటంతో అదే పద్ధతిలో పకడ్బందీగా యూరియా పంపిణీ చేయాలని మంత్రి తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు..జియో పాలిటిక్స్ వల్ల యూరియా ఇంపోర్ట్ లేకపోవడం ,దేశీయంగా ఉత్పత్తి డిమాండ్ కు తగ్గట్టు లేకపోవటం వల్ల తెలంగాణ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో యూరియా సరఫరాలో కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ మంత్రి తుమ్మల తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో ఆగస్ట్ లో అదనంగా నలభై వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నామని ఇక మీదట ప్రతి రోజు పది వేల మెట్రిక్ టన్నుల యూరియా వివిధ కంపెనీలు సరఫరా చేసేలా సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి తో యూరియా సరఫరా మెరుగు పడిందని మంత్రి తుమ్మల తెలిపారు.కొన్ని పార్టీలు రాజకీయ స్వార్థంతో యూరియా పంపిణీ కేంద్రాల వద్ద కావాలని ఆందోళనలు చేసి రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం చేస్తున్నారని రైతులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. రైతులకు ప్రజా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందనీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేశారు.

## తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం




**కల్లూరు సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి :** కల్లూరు తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా, ప్రమాద బీమా ఆరు లక్షల నుండి పది లక్షలకు, సాధారణ మరణం లక్ష నుండి రెండు లక్షలకు, పెంచడంలో గాను, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయి, దయానంద్,కి ఈ కార్యక్రమానికి మైనార్టీ సభ్యులు ఎస్కే ఉస్మాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని, తాపి వర్కర్స్ సంఘం, మరియు విద్యుత్ వివిధ సంఘాల, ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది, తాపి వర్కర్ సంఘం అధ్యక్షులు వేల్పుల రవి, ఉపాధ్యక్షుడు మల్లాది బసవయ్య, ప్రధాన కార్యదర్శి, షేక్ మహబూబ్ అలీ, కోశాధికారి రాందాస్ మల్లికార్జున్, ఆర్గనైజర్, ఆశీర్వాదం, గౌరవ సలహాదారులు, ఎస్ కే జానీ, ఎం పిచ్చిరెడ్డి, బి రామదాసు, బాలస్వామి, మరియు విద్యుత్ కార్మికులు, హేమాలి కార్మికులు, అందరూ పాల్గొనడం జరిగింది.

## నేడు బహిరంగ వేలం పాట



**కారేపల్లి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో రాబోవు దసరా పండగ సందర్భంగా నిర్వహించు జాతరలో కొబ్బరికాయలు పూజ సామాగ్రి అమ్ముకొను హక్కు పొందుటకు నేడు మంగళవారం బహిరంగ వేలం నిర్వహించబడునని ఆలయ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కొండకింది వేణుగోపాల చార్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ వేలంపాటలో హెచ్చు పాటదారునికి ఈనెల 26వ తారీకు నుంచి వచ్చే నెల ఆరో తారీకు వరకు జరుగు జాతరలో 11 రోజులు మాత్రమే కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు కలిగించబడుతుందని వారు పేర్కొన్నారు.

## గుండెపోటుతో ఐటిసి సిగరెట్ కంపెనీ డీలర్ మధు మృతీ

- మధుకి ఘనంగా నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘ నాయకులు





**బోనకల్,సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చవట మధు సోమవారం ఉదయం ఐదు గంటలకు గుండెపోటుతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు మధు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు మధు భౌతికకాయంపై పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధు మృదుస్వభావి అని,సహాయం చేసే మనస్తత్వం కల మంచి వ్యక్తి ఆకస్మికంగా మరణించడం తీరని లోటన్నారు,మధు చిన్న వయసులోనే మనకు దూరం కావడం చాలా విచారించదగ్గ విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.మధుకి నివాళులర్పించిన వారిలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు గుర్రం పూర్ణచంద్రరావు, పల్లపోతుల వెంకట గోపాలరావు,గుర్రం వెంకటేశ్వరరావు,చెన్న సుధీర్,చెన్న సంపత్ కుమార్,చెన్న భాను ప్రకాష్,రంగా సత్యనారాయణ,రంగా జనార్ధన్,బచ్చు వెంకటేశ్వరరావు,సుగ్గల బ్రహ్మం, పబ్బతి బ్రహ్మం,మిరియాల రవి,ఇమ్మిడిశెట్టి నారాయణరావు,తెల్లాకుల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.


## మీనాక్షి నటరాజన్ కలిసిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్08(ప్రజా జ్యోతి):** టిపిసిసి విస్తృత స్థాయి సమావేశం అనంతరం, ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసినారు. నియోజకవర్గంలోని అభివృద్ధి,పలు విషయాలపై ఆమె తెలుసుకున్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో పోలింగ్ స్టేషన్లు,ఓటరు జాబితా అభ్యంతరాలపై సమావేశం

**బోనకల్,సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి):** సాధారణ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రురావత్ రామదేవి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశంలో పోలింగ్ కేంద్రాల ఓటర్ల ముసాయిదా జాబితాపై సమావేశం నిర్వహించారు,ఓటరు జాబితాను ఎంపీటీసీ ల వారీగా లిస్టు విడుదల చేశామని తెలిపారు,ఓటర్ మార్పు చెందితే ఓటు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు,ఓటర్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి తుది జాబితాను వెలువరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ తమ వార్డులో ఒకే కుటుంబానికి సంబంధించిన కుటుంబ సభ్యులు వేరు వేరు వార్డుల్లో రావడం జరిగిందని అలాంటి వాటిని సరిచేయాలని సూచించారు.బీఆర్ఎస్, టీడీపీ,సీపీఎం,సీపీఐ,వైయస్సార్ తదితర పార్టీలకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతు అన్నల పడిగాపులు





**పాలేరు. సెప్టెంబర్. 8. ( ప్రజా జ్యోతి )** నేలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం యూరియా కోసం,తెల్లారి చామున ఐదు గంటల నుంచి,రైతులు క్యూ లైన్ లో నిలబడటం జరిగినది.అందులో ఓ మహిళ రైతు,కురాకుల మల్లమ్మ గంటల తరబడి నిలబడటంతో సృహతప్పి పడిపోయిన సంఘటన చోటు చేసుకుంది.స్థానిక రైతులు వెంటనే గమనించి, ఆమెకు వాటర్ తాగించి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా ఆమె కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని హాస్పటల్ కి తీసుకెళ్లే ఏర్పాట్లు చేశారు. ఈ యూరియా కొరత గత మూడు రోజుల నుంచి జిల్లాల వారీగా ఈ సంఘటనలు రైతులకు ఇబ్బందికరంగా ఎదురవుతున్నవి. ప్రభుత్వము,తక్షణమే చర్య తీసుకుని రైతులకు ఇబ్బందికరంగా మారే ప్రసక్తి రాకూడదని,రైతులు ఆరోపిస్తున్నారు.రైతే రాజు అనే నినాదంకు ఎక్కడ ఉన్నది.అని అధికారులు రైతులను,ఎక్కడ,గౌరవిస్తున్నారు.ఒక ఎకరముకు ఒక యూరియా బస్తా,ఇస్తే ఎలా సరిపోతుంది.మేము పంటను ఎలా పండియాలి మా పరిస్థితి ఏంటి కౌలుదారులు పరిస్థితి ఏంటి ఇలా అయితే మేము పంటను నష్టపోవాల్సి వస్తుందని.ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని మాకు పంటలు నుంచి నష్టాలు కలగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉందని,రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే రైతులపై రాద్ధాంతం చేస్తుంది.అని,నిన్న గాక మొన్న ఓ అధికారి ఏపీఓ రైతులను,అవమానపరిచాడు,మీరు,తాగుబోతులు,అంటూ,మీ,పై,కేసులు పెడతానంటూ రైతులను అవమాన పరుస్తూ,హల్ చల్ చేశాడు.ఇలాంటి అధికారుల పై ఎందుకు చర్య తీసుకోరంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఈనాటి అద్భుతాలన్ని ఒకనాటి ఆలోచనలే - గుండాల కృష్ణ

- యస్.బి.ఐ.టి. లో సృజనాత్మకంగా సాగిన బూటా క్యాంప్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక ప్రస్తుతం అద్భుతంగా కనిపించేవన్ని ఒక నాటి ఆలోచనలలోనుంచి ఉద్భవించినవేనని యస్.బి.ఐ.టి.కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కళాశాలలోని ఇన్నోవేషన్ సెల్ ద్వారా నిర్వహించిన అంతర్గత హ్యాకథాన్, ఐడియ బూట్ క్యాంప్ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ తీక్షగా గమనిస్తే ప్రతి విషయంలోను సృజనాత్మకత కనిపిస్తుందని, సమాజంలో జరిగే మార్పులన్ని ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే సాధ్యమైనవని గుర్తు చేసారు.జాతీయ విద్యా శాఖ, విద్యాశాఖ ఇన్నోవేషన్ సెల్,ఎఐసిటిఈ వారు సంయుక్తంగా నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యకథాను సిద్దపడు ఉద్దేశ్యంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా థింక్వాండ్ సి.ఈ.ఒ. అండ్ డైరెక్టర్ వరదా శ్రీనివాస్, టెక్ స్నాప్ ఏ.ఐ. చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ సాయిపవన్ సాకేత్, టాస్క్ తెలంగాణ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరదా శ్రీనివాస్ మాట్లాడుతూ తరగతి గదిలోనే రేపటి సమాజం తయారవుతుందని తెలిపారు. సాయిపవన్ సాకేత్ మాట్లాడుతూ ప్రతి అలోచన మొదట వింతగానే కనిపిస్తుందని, పట్టు వదలకుండ ప్రయత్నించినపుడే అద్భుతం సృష్టించగలమని తెలిపారు. నిన్నటి తరం ఆలోచనల నుంచే నేటి ఇంటర్నెట్ ఆవిర్భవించిందని బాలు ప్రవరాఖ్య వ్యాఖ్యానించారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాల ఇన్నోవేషన్ సెల్ విద్యార్థుల ఆలోచనలకు పదును పెట్టె క్రమంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం టాస్క్ వారి ఐ4టివై2.0 రాష్ట్రస్థాయి హ్యాకథాన్ లో తమ కళాశాలకు చెందిన 10 గ్రూప్లు అర్హత సాధించాయని, జాతీయ స్థాయిలో నిర్వహించిన బిజినెస్ ప్లాన్ ఛాలెంజ్లో కూడా తమ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు గుర్తుచేసారు. కళాశాల వైస్ ఛైర్మన్ శ్రీచైతన్య మాట్లాడుతూ, ఇన్నోవేషన్ అనేది సృజనాత్మకత కూడిన ప్రక్రియ అని,విద్యార్థులు తమ ఆలోచనలను సామాజిక అవసరాలకనుగుణంగా వృద్ధిచేసి అంకుర సంస్థలను ఏర్పాటు చేయాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ సృజనాత్మకత దాగి ఉంటుందని, దానిని వెలికితీసే పనిలో తమ కళాశాల ఇన్నోవేషన్ సెల్ నిరంతరం కృషి చేస్తుందని,రానున్న రోజులలో మరిన్ని ఆవిష్కరణలు తమ కళాశాల నుంచి ఉద్భవిస్తాయని ఆశాభావం వ్యక్తం చేసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన లోగోను ఆవిష్కరించారు.ప్రదర్శించిన ఆలోచనలు పలువురి ప్రశంసలు పొంది ఆలోచింపజేసాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ సెల్ హెడ్ డా మురళిమోహన్, కోఆర్డినేటర్ పి.అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డిలు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరమల్ల కృష్ణ కుమార్తె జ్ఞాపకార్థం నోటు పుస్తకాలు, పెన్నులు,పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న వున్నం బ్రహ్మయ్య



**పాలేరు. సెప్టెంబర్. 8. ( ప్రజా జ్యోతి )** నేలకొండపల్లి మండల కేంద్రంలోని వీరమల్ల కృష్ణకుమార్తె అయిన కీ॥శే గుణదర్శిని జ్ఞాపకార్థంగా ఎస్సీ బీసీ కాలనీ నందు ప్రైమరీ ప్రాథమిక పాఠశాల నందు స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు,పంపిణీ, చేశారు.అలాగే ఎస్సీ బీసీ కాలనీలో అంగన్వాడీ కేంద్రం నందు పిల్లలకు ప్లేట్లు,గ్లాసులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, శీలం వెంకటలక్ష్మి,ఎస్.కె హుస్సేన్,బోయిన బలరామ్,ఖమ్మం కాంతారావు,భాను, అక్కిసైదులు,వెంకన్న, లింగం ఉపేందర్,మేకల రామ్మూర్తి,డేగల రోశయ్య, నాగేందర్,తదితురులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్



**సత్తుపల్లి సెప్టెంబర్08(ప్రజా జ్యోతి ):** ఎస్సీ వర్గీకరణ లో మాల సామాజిక వర్గానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి సిద్ధమైన మాలమహానాడు నాయకులను సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. అరెస్ట్ చేసిన వారిలో మాల మహానాడు నాయకులు పిల్లి మల్లిఖార్జున రావు, కోపల్లి రత్తయ్య, కరిపెడ సుదర్శన్ ఉన్నారు.

## కొత్త కొమ్మేపల్లి జామే మసీదు శాశ్వత నిర్మాణ పనులు ప్రారంభం



**సత్తుపల్లి సెప్టెంబర్08(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి మండలం కొత్త కొమ్మేపల్లి జామే మసీదు నిర్మాణ పనులను సోమవారం నాడు ఉదయం సత్తుపల్లి పట్టణ ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రారంభించడం జరిగింది. స్థానిక సింగరేణి క్వార్టర్స్ సమీపంలో కొమ్మేపల్లి జామే మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ షఫీ ఆధ్వర్యంలో జరిగిన.ఈ కార్యక్రమంలో కొమ్మేపల్లి జామే మసీదు కమిటీ వారు సత్తుపల్లి పట్టణంలోని అన్ని మసీదు కమిటీ అధ్యక్షులను కమిటీల సభ్యులను పట్టణ ముస్లింలను అందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఇస్లాం మత మౌల్వీల తో ఇస్లాం మత ఆచారాల ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు జరిపించి మసీదు శాశ్వత నిర్మాణ పనులను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ జామే మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, సెక్రటరీ మహ్మద్ కమల్ పాషా,ఎన్టీఆర్ నగర్ కౌసర్ మసీదు కమిటీ అధ్యక్షులు రెహమాన్, వెంగళరావు నగర్ మేరాజ్ మసీద్ కమిటీ అధ్యక్షుడు సలీం మిర్జా బేగ్ రాజీవ్ నగర్ ఆయేషా మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ ఉద్దీన్ , షేక్ సుబానీ, మహ్మద్ అమీర్ జానీ, షేక్ యూసఫ్, షేక్ నాగుల్ మీరా, షేక్ మస్తాన్, షేక్ మధార్, షేక్ ఇస్మాయిల్, షేక్ జావీద్, షేక్ జానీ, షేక్ ఖాదర్ వలీ, షేక్ బాజీ, షేక్ సుబానీ, షేక్ ఖయ్యూం,ఖలీల్,ఆలీం లు,హాఫీజ్ లు,ముఫ్తీలు,ఖారీలు,సత్తుపల్లి పట్టణ ముస్లింలు,కొత్త కొమ్మేపల్లి మసీదు కమిటీ సభ్యులు,ముస్లింలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల పంపిణీ

- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో సన్న, చిన్న కారు,ఎస్సి, ఎస్టీ,మహిళా రైతులకు 50 శాతం, ఇతర పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద స్ప్రేయర్స్ పవర్,హ్యాండ్,బ్యాటరీ పవర్,రోటావేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ కట్టర్,పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి రైతులకు సబ్సిడీపై అందజేయుటకు నిర్ణయించామని అన్నారు.ఖమ్మం జిల్లాకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ యాంత్రీకరణ క్రింద 4 కోట్ల 37 లక్షల 97 వేల రూపాయలను కేటాయించడం జరిగిందని,లక్షలోపు విలువ గల పరికరాలపై సంబంధిత వ్యవసాయ సహాయ సంచాలకులు పరిధిలో, లక్ష రూపాయల పైబడి విలువ గల పనిముట్ల పై కలెక్టర్ ఆధ్వర్యంలో అనుమతులు ఇవ్వబడతాయని అన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద లబ్ది కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను,మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సెల్ఫ్ యాక్సిడెంట్ తో వ్యక్తికి తీవ్ర గాయాలు

- ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది



**సత్తుపల్లి సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి)** సెల్ఫ్ యాక్సిడెంట్ తో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై అదుపుతప్పి లోయలో పడి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో సింగరేణి ఓసి దగ్గర సోమవారం రాత్రి చోటు చేసుకుంది.108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం మేడిశెట్టి వారి పాలెం గ్రామానికి చెందిన ఉమ్మడి సర్వేశ్వరరావు కిష్టారం గ్రామం నుండి సత్తుపల్లి వైపు వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. దీని తో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.108 సమాచారం మేరకు హుటా హుటి న సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ లో ఎక్కించుకొని మెరుగైన వైద్యం అందిస్తూ,ఆధునిక వైద్య విధానంలో మెడపట్టి పెట్టి చికిత్స అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వం చేర్పించారు. సకాలంలో స్పందించడంవలన ప్రాణాపాయం నుంచి కాపాడటం,108 సిబ్బందిని పలువురు అభినందించారు. చికిత్స అందించిన వారిలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ,పైలెట్ ఏకాంత్ లు ఉన్నారు.

## రాజీవ్ స్వగృహ జలజ ప్రాజెక్టు కొనుగోలు చేసిన తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

- స్వగృహ కార్పొరేషన్ కు రూ. 87.41 కోట్ల ఆదాయం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన జలజ టౌన్ షిప్ విక్రయ ప్రక్రియ సోమవారం నాడు ముగిసింది. ఈ సుమారు 9.5 ఎకరాల విస్తీర్ణంలో 8 టవర్లుగా నిర్మించిన ఈ టౌన్ షిప్ ను తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహకార గృహ నిర్మాణ సంఘం రూ. 87.41 కోట్లకు కొనుగోలు చేసిందని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు.ఈ టౌన్ షిప్ విక్రయానికి సంబంధించి రెండు నెలల క్రితం నోటిఫికేషన్ ద్వారా ఆసక్తి ఉన్న ఉద్యోగ సహకార సంఘాలు,బిల్డర్లు, డెవలపర్స్ ఇతరత్రా గ్రూప్ హౌసింగ్ పై ఆసక్తి ఉన్న సంస్థల నుంచి రూ. 5 కోట్ల ఇఎండి గా నిర్ధారిస్తూ దరఖాస్తులను ఆహ్వానించారు.చదరపు గజానికి నామమాత్రంగా రూ. 1150 ధరను నిర్ధారించి, ఒకటి కంటే సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన పక్షంలో లాటరీ ద్వారా కేటాయించాలని నిర్ణయించారు.అధికారుల సమక్షంలో సోమవారం నాడు ఖమ్మం జలజ టౌన్ షిప్ లో నిర్వ హించిన ప్రక్రియలో నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కి కేటాయించినట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ తెలిపారు. ప్రస్తుత ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని పోలేపల్లిలో నిర్మించిన ఈ ప్రాజెక్టులో 576 ఫ్లాట్లు అసంపూర్తిగా ఉన్నాయని,వీటి నిర్మాణం పూర్తి అయితే ఈ టౌన్ షిప్ ఖమ్మం లో ఒక ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని ఆయన పేర్కొన్నారు.

## మాల మహానాడు నేతల ముందస్తు అరెస్టు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి :** ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని మాల మాహనాడు రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వటంతో మంగళవారం తిరుమలాయపాలెం మండల మాల మహానాడు నాయకులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మాల మహానాడు మండల అధ్యక్షులు పప్పుల ప్రసాద్, యూనిట్ ఆఫ్ మాల మండల అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ, పప్పుల శ్రీనివాసరావులను తిరుమలాయపాలెం పోలీసులు ముందు ముందస్తుగా అరెస్టు చేశారు.

